# అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత






- హోట్టహాసంగా అల్లూరి సీతారామరాజు పార్క్ ప్రారంభం.
- ముఖ్య అతిధిలు గా మంత్రి నారాయణ, మేయర్ పీలా శ్రీనివాస్ ,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్

**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 17** కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పెద్ద పీఠం వేస్తుందని మంత్రి నారాయణ అన్నారు. గాజువాక 76వ వార్డు కార్పొరేటర్ గంథం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు కాలనీ లో సుమారు ఐదు ఎకరాల స్థలంలో నిర్మించిన అధునాతన సౌకర్యాలతో నిర్మించిన పార్కు ను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు చేతులు మీదుగా ప్రారంబించారు. అనంతరం పార్కు ఆవరణలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని మేయర్ పీలా శ్రీనివాసరావు చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తమ దృష్టికి తీసుకు వచ్చారని వాటిని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గాజువాక నియోజవర్గంలో అన్ని వార్డులలో మౌలిక సదుపాయాలు తో పాటు క్రీడా మైదానాలు, పార్కు లు అభివృద్ధి చేశామని తెలిపారు. అంభుజ సిమెంట్ ప్యాకటరీ విషయంలో కూడా ప్రజలు ఎన్నో అపోహలు పడ్డారని ప్రజలకు వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం ఎప్పుడు ఏ పని చేయదని సూచించారు. ఈ ప్రాంతంలో కాలుష్య నియంత్రణ దిశగా ముందుకు వెళ్తామని తెలిపారు. కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగ పడేలా క్రీడా మైదానం, పార్కు లు అభివృద్ధికి మా పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటుందని , ప్రజల శ్రేయస్సే కోరుతుందని తెలిపారు. వార్డు కార్పొరేటర్ గంథం శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖలోనే అభివృద్ధి దిశలో మొదటి స్థానంలో ఉన్నాము అంటే ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, మేయర్ పీలా శ్రీనివాసరావు సహకారాలతో వార్డును అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వేళ్ళ గలిగానని అన్నారు. వార్డు లో ఇంత అభివృద్ధి చేసేందుకు నాకు ఎంత గానో సహకరించిన అధికారులకు నేను ఎపుడు రుణ పడి ఉంటానని తెలిపారు. కార్య క్రమంలో టీడీపీ గాజువాక ఇంచార్జి ప్రసాదుల శ్రీను, కార్పొరేటర్ లు పల్లా శ్రీనివాసరావు, పాత్రుడు, మొల్లి ముత్యాలు, బోండా జగన్, రాజన రామారావు, పులి ఝాన్సీ, లేళ్ళ కోటేశ్వర రావు, రౌతు శ్రీను, వార్డు అధ్యక్షుడు జిత్తుక అప్పల రాజు, సెక్రటరీ కూన వెంకట్రావు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు మహిళలు యువకులు తది తరులు పాల్గొన్నారు.




03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఆరోగ్యకరమైన ఆహారం అందురూ భుజించాలి

- ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం అవసరం
- సమస్త జీవరాశినీ కాపాడుకోవాలి.
- ఏ జీవి అంతరించినా మానవాళికే ముప్పు
- పేరి రామకృష్ణ, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్





**విశాఖ మార్చ్ 17(పెన్ పవర్)**ఆరోగ్యకరమైన ఆహారం అందురూ భుజించాలి అని విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరి రామకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం అనకాపల్లి జిల్లా బుచ్చయ్య పేట మండలం లోని కెపి అగ్రహారంలో తాను చేస్తున్న ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం చూసేందుకు వచ్చిన వారితో ఆయన మాట్లాడారు. అయిదు అంచేల విధానం లో భూగర్భ జలాలు పెంపొందించేందుకు కృషి చేస్తూ వ్యవసాయం చేస్తున్నామన్నారు. అనంతరం పంటలూ, గట్టు వ్యవసాయ విధానం అమలు చేస్తున్నామని వివరించారు. ఈ వ్యవసాయం చూస్తూ, పని చేస్తూ ముందుకు వెళ్తేనే అర్థం అవుతుంది అన్నారు. ప్రస్తుతం శీతోష్ణస్థితి వేడెక్కడం వల్ల కలిగే నష్టం అధిగమించడానికి ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం అవసరం అని పేర్కొన్నారు. అలాగే సమస్త జీవరాశినీ కాపాడుకోవాలి అని వివరించారు. పుడమి మీద ఏ జీవి అంతరించినా మానవాళికే ముప్పు ఏర్పడుతుంది అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో భారత కిసాన్ సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యులు జలగం కుమారస్వామి మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం వల్ల ఆదాయం పెరుగుతుంది, ఆరోగ్యం మెరుగుపడుతుంది అని వివరించారు. అందుకే తాము జాతీయ స్థాయిలో ప్రచారం చేస్తున్నామన్నారు. సమస్త జీవరాశినీ కాపాడుకోవాలని ప్రచారం చేస్తున్నామన్నారు. ఈ వేసవిలో సమస్త జీవరాశికి నీరు అందుబాటులో ఉంచాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో మేంగో మేన్ అప్పాజీ, వారాహి ఫెడరేషన్ ప్రతినిధి రాహూల్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు పాల్గొన్నారు.

## అంజలి శనివారం గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు.

- బోడకం ఉండమ్మ తల్లి జాతర ఉత్సవాలకు హాజరు.



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 17.**అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం, అంజలి శనివారం గ్రామాన్ని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మంగళవారం సందర్శించారు. గ్రామంలో జరుగుతున్న బోడకొండమ్మ తల్లి జాతర ఉత్సవాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చిన ఆయన బోడ కొండమ్మ తల్లిని దర్శించుకుని,తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఏ సమస్యలను తన దృష్టికి తీసుకుని వస్తే సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. అల్లూరి ఏజెన్సీ ప్రాంతంలో వైఎస్ఆర్సిపి పార్టీకి గిరిజనులు ఎప్పుడు పట్టం కడుతున్నారని, గిరిజనుల అభ్యున్నతికి వైసీపీ ఎప్పుడు కట్టుబడి పనిచేస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి తాను అందుబాటులో ఉంటానని నేరుగా సమస్యలపై తలను సంప్రదించవచ్చును తెలిపారు. అనంతరం గ్రామంలో గడపగడపకు తిరిగి గిరిజనులను ఆత్మీయంగా పలకరించి యోగక్షేమాలు అలాగే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక గ్రామ సచివాలయాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమయంలో గ్రామ సచివాలయంలో నలుగురు మాత్రమే గ్రామ సచివాలయ ఉద్యోగులు ఉండటంపై ఆయన విస్మయం చెందారు. దీనిపై సచివాలయ సిబ్బందిని ప్రశ్నించి అసహనం వ్యక్తం చేశారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని గ్రామ సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెవెన్యూ పనుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు



జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్, పాడేరు, మార్చి 17:** గ్రామస్థాయిలో రెవెన్యూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అల్లూరి జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం క్యాంపు కార్యాలయం నుంచి అల్లూరి, పోలవరం జిల్లాల రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. గ్రామస్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పీజీఆర్ఎస్, ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా వచ్చే ఫిర్యాదులను అధికారులు అత్యంత ప్రాధాన్యంతో తీసుకుని వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న రీ సర్వే, మ్యూటేషన్ ఫైళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలన్నారు. రాజముద్రతో ఉన్న పట్టాదార్ పాస్‌పుస్తకాల్లో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకుని ఏప్రిల్‌లో పంపిణీ ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. సివిల్ సప్లైస్, రేషన్ దుకాణాలపై నిరంతర తనిఖీలు చేయాలని, ఆన్‌లైన్ విధానంలో రేషన్ పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత తహాశీల్దార్లపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.కుల ధ్రువీకరణ పత్రాల జారీని వేగవంతం చేయాలని, సుమోటో డ్రైవ్ ద్వారా అర్హులందరికీ సర్టిఫికెట్లు అందేలా చూడాలన్నారు. ఏపీ సేవా పోర్టల్ సేవలు, ఈ–ఆఫీస్ వినియోగం తప్పనిసరిగా అమలు చేయాలని తెలిపారు.పన్నులు, నీటి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఎన్‌హెచ్ 516ఈ పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, తహాశీల్దార్లు, డిప్యూటీ తహాశీల్దార్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు..




**చీపురుపల్లి నియోజకవర్గం పెన్ పవర్ మార్చి 17.**గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "రైతన్నా మీకోసం" వారోత్సవాలు సందర్భంగా గుర్ల మండలం, చింతలపేట, మరియు గరికవలస గ్రామాలలో రైతు సేవ కేంద్రంలా పరిధిలో ఈరోజు రైతుల ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి వర్యులు, చీపురుపల్లి శాసన సభ్యులు గౌరవ శ్రీ కిమిడి కళావెంకట రావు వివరించారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో మాట ఇచ్చిన విధంగా పెట్టుబడి సాయం కింద అర్హులైన ప్రతి రైతుకు ఖాతాలో 20000 జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను కూడా రైతులకు వివరించడం జరిగింది. ప్రతి రైతు కళ్ళల్లో ఆనందం చూడటమే చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ కుచ్చర్లపాటి త్రిమూర్తుల రాజు, గుర్ల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెనమల్ల మహేశ్వరరావు, మేరకముడిదం ఏఎంసి వైస్ చైర్మన్ దాసరి శివప్రసాద్ వ్యవసాయ శాఖఅధికారులు, మరియు తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నేవీ ఉద్యోగి విద్యార్థులకు క్రీడ సామాగ్రిలు వితరణ

- ఉద్యోగి పలాసి భాస్కర్ రావును కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయులు, విద్యార్థులు.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 17.**మండలంలో గల దారెల పంచాయతీ, డింబుగూడ ఎంపీపిఎస్ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు అదే గ్రామనికి చెందిన ఇండియన్ నేవి డిఫెన్స్ ఉద్యోగి పలాసీ భాస్కర్రావు తన సొంత నిధులతో క్రీడా సామాగ్రిలు క్రికెట్ కిట్, వాలీబాల్, షటిల్, త్రో బాల్, ఫుట్ బాల్, పెన్సిల్స్ ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్ రాజు పడాల్, ఆర్ పుండరీలు మాట్లాడుతూ.. భాస్కర్ రావు ఇండియన్ నేవీ ఆర్మీ డిఫెన్స్ ఢిల్లీలో ఉద్యోగం చేస్తూ స్వాగ్రామం డింబుగూడ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. ఢిల్లీలో ఉద్యోగ రీత్యా ఉంటూ స్వగ్రామానికి సెలవు మీద వచ్చి క్రీడ సామాగ్రి పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారని వారు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతల తెలిపారు. అనంతరం భాస్కరరావు మాట్లాడుతూ.. విద్యార్థులు బోధించే ప్రతి పాఠ్యంశాలు చక్కగా అర్థం చేసుకుని మంచిగా చదువు నేర్చుకుని గ్రామానికి, మండలానికి జిల్లాకు రాష్ట్రానికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకుని రావాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఈశ్వరరావు, పాఠశాల చైర్మన్, వైస్ చైర్మన్ ఎస్ ఎంసి సభ్యులు, గ్రామస్తులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కుంభీరిపడలో వాలీబాల్ కిట్లు పంపిణీ చేసిన టిడిపి నేత

**తన సొంత నిధులతో యువకులకు వాలీబాల్ కిట్లు ఉచితంగా అందజేత.**

**టిడిపి నాయకుడు చెండా బాబుజి.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 17.** మండలంలో గల మాకవరం పంచాయతీ కుంభీరిపడ గ్రామంలో యువకులకు వాలీబాల్ కిట్లు తన సొంత నిధులతో టిడిపి యువ నాయకులు చెండా బాబుజి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబుజి మాట్లాడుతూ.. యువత క్రీడల్లో రాణించాలని, క్రీడలతో శారీరక మానసిక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అన్నారు. ఒక అహ్లాదకరమై వాతావరణంలో క్రీడలు కొనసాగాలని ఆకాంక్షించారు. వాలీబాల్ కిట్లు యువతకు ఉచితంగా అందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బాబుజిని యువత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయుడు నాయకం ప్రసాద్, గ్రామ పెద్దలు రాము, చైతన్, మంగళ, గాసి, యువకులు రాజు, కామేష్, పరశురాం, సాదురం, గోపి, అభి నాథ్, గేన్ను, ప్రవీణ్, సీతారం తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపట్నం పేలుడు ఘటనలో వ్యక్తి అరెస్ట్





- అక్రమ పటాసుల నిలువలపై పోలీసులు కఠిన చర్యలు
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఏసిపి శ్రీనివాస్

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మార్చి 17 :** గ్రేటర్ విశాఖ గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదర్శనగర్, చంద్రనగర్ ప్రాంతంలో ఉన్న ఒక ఇంటిలో ఆకస్మికంగా పేలుడు సంభవించి తీవ్ర ఆందోళనకు గురి చేసింది. రాత్రి సుమారు 8 గంటల సమయంలో డోర్ నెం.19-264/1 గృహంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దీనిపై గోపాలపట్నం పోలీస్ స్టేషన్, సర్కిల్ ఇన్స్పెక్టర్ లంక సన్యాసినాయుడు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సౌత్ ఏసిపి మరియు వెస్ట్ ఇంచార్జ్ వై శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మందుగుండు సామగ్రి పేలుడు సమాచారం అందుకున్న వెంటనే గోపాలపట్నం పోలీస్ ఇన్స్పెక్టర్ హౌస్ ఆఫీసర్ లంక సన్యాసినాయుడు, ఎస్సై సిహెచ్ రామారావు తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారన్నారు. అగ్నిమాపక సిబ్బంది సహకారంతో మంటలను అదుపులోకి తెచ్చారని, ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం లేదా గాయాలు సంభవించలేదు. అయితే పేలుడు ప్రభావంతో సమీప ఇళ్ల గోడలు, టిన్ షెడ్లు మరియు అక్కడ పార్క్ చేసిన ఒక మోటార్ సైకిల్ దెబ్బతిన్నాయన్నారు. ఈ ఘటనపై భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్) సెక్షన్లు 110, 125, 288, 324(4), 326 మరియు ఎక్స్ప్లోజివ్స్ యాక్ట్ సెక్షన్ 9(బి) కింద కేసు నమోదు చేశారు. గోపాలపట్నం పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

దర్యాప్తులో భాగంగా అదే ప్రాంతానికి చెందిన దామోదర శివ కృష్ణ కుమార్ అలియాస్ బాబుల శివ అనే వ్యక్తి అక్రమంగా పటాకులు తయారు చేసి అమ్ముతున్నట్లు బయటపడింది. పెళ్లిళ్లు మరియు ఇతర వేడుకల కోసం తారాజువ్వలు, చిచ్చుబుడ్లు వంటి పేలుడు పదార్థాలను తయారు చేసి విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పటికే అతనిపై గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌లో ఐదు కేసులు నమోదైనట్లు తెలిపారు. ఈ ఘటనకు 15 రోజుల ముందు పోలీసులు నిందితుడి ఇంటిని తనిఖీ చేసి పేలుడు పదార్థాలు నిల్వ చేయవద్దని హెచ్చరించారు.

అయితే నిందితుడు ఆ హెచ్చరికను పట్టించుకోకుండా సమీపంలో మరో ఇల్లు అద్దెకు తీసుకుని అక్కడ అక్రమంగా పేలుడు పదార్థాలను నిల్వ చేసినట్లు దర్యాప్తులో తేలింది. నిందితుడు దామోదర శివ కృష్ణ కుమార్‌ను మార్చి 16న నరవ రోడ్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. ఈరోజు అతన్ని రిమాండ్ కోసం కోర్టులో హాజరుపరచనున్నారు. లైసెన్స్ లేకుండా పేలుడు పదార్థాలను తయారు చేయడం, నిల్వ చేయడం చట్ట విరుద్ధమని పోలీసులు హెచ్చరించారు.

పోలీసుల విజ్ఞప్తి:

ఇలాంటి కార్యకలాపాలు ఎక్కడైనా గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఇల్లు అద్దెకు ఇచ్చే వారు కచ్చితంగా అద్దెదారుల వివరాలు సేకరించాలని, లేకపోతే చట్టపరమైన బాధ్యతలు ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు. ఈ ఘటన మరోసారి నగరంలో అక్రమంగా పేలుడు పదార్థాల తయారీ మరియు నిల్వ ప్రమాదాన్ని స్పష్టం చేసింది. ప్రజల సహకారం మరియు అప్రమత్తతతోనే ఇటువంటి ప్రమాదాలను నివారించవచ్చని ఏసీపీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. అంతేకాకుండా ఇలాంటి కార్యకలాపాలు చేస్తున్న వ్యక్తులను నగర బహిష్కరణ కూడా విధిస్తామని మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో ఏసిపి శ్రీనివాసరావు, సీఐ సన్యాసినాయుడు, ఎస్సైలు రామారావు, మారయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీహెచ్‌లో మాతా శిశు సేవలకు ఊతం

- 'ప్రాజెక్ట్ ఆయుష్మాన్' కింద నూతన నర్సింగ్ యూనిట్ ప్రారంభం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 17 :** విశాఖలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ పిల్లల వైద్య విభాగంలో మాతాశిశు ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక ముంద డుగు పడింది. నోయిడా లేడీస్ సర్కిల్ 210 ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సేవా కార్యక్రమ మైన 'ప్రాజెక్ట్ ఆయుష్మాన్' కింద నూతన నర్సిం గ్ యూనిట్‌ను మంగళవారం ప్రారంభించారు.


ఈ యూనిట్‌ను లేడీస్ సర్కిల్ ఇండియా నేష నల్ ప్రెసిడెంట్ థీమ్ ప్రాజెక్ట్ కన్వీనర్, ఏరియా 9 ఏరియా సెక్రటరీ-ట్రెజరర్ క్ర్. అభిజ్ఞ గ్రాంధి అధి కారికంగా ప్రారంభించారు. కార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. ఐ. వాణి, ఆంధ్ర మెడికల్ కాలేజ్ పీడియాట్రిక్స్ విభాగాధిపతి డా. బి.ఎస్. చక్రవర్తి, చైర్‌పర్సన్ డా. ధన్య అన్నా కురియన్, సర్కిలర్స్ శుభాంగిని రోహత్‌గి, అంకి త సైనీ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డా. ఐ. వాణి మాట్లాడుతూ, నూతన నర్సింగ్ యూనిట్ ద్వారా ఆసుపత్రిలో మాతా శిశు సంరక్షణ సేవలు మరింత మెరుగు పడతాయని తెలిపారు. భవిష్యత్తులో పీడియా ట్రిక్స్, ఓబీజీ విభాగాల ఓపీలు మరియు వార్డు ల్లో ఇలాంటి మరిన్ని యూనిట్లు ఏర్పాటు చే యలని లేడీస్ సర్కిల్‌ను కోరారు. వారి సేవా భావాన్ని ప్రత్యేకంగా అభినందించారు.లేడీస్ సర్కిల్ 210 ప్రతినిధులు మాట్లాడుతూ, సమా జ సేవలో భాగంగా ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి తమ వంతు సహకా రం అందిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డా. పద్మావతి అసిస్టెంట్ ప్రొఫెసర్, డా. సత్యవాణి అసోసియేట్ ప్రొఫెసర్, డా. తాతం నాయుడు అసిస్టెంట్ ప్రొఫెసర్ తో పాటు పీడియాట్రిక్స్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## సేవా రంగంలో విశేష కృషి చేసిన ప్రముఖుడు నందవరపు సోములు

- నగర మేయర్ పీల శ్రీనివాసరావు ఘనంగా సత్కారం



**పెందుర్తి, పెన్ పవర్, మార్చ్ 17 :** గ్రేటర్ విశాఖ మేయర్ స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమం గౌరవప్రద వాతావరణంలో నిర్వహించబడింది.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గత కొన్ని దశాబ్దాలుగా నందవరపు సోములు కళా మరియు సామాజిక సేవా రంగాల్లో చూపిన నిబద్ధత ప్రశంసనీయం అని అన్నారు. ముఖ్యంగా గోపాలపట్నంలో కళా సేవా పీఠాన్ని స్థాపించి, వివిధ రంగాలకు చెందిన కళాకారులను ప్రోత్సహించడం ఆయన సేవల్లో కీలకమైన భాగమని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఉగాది సందర్భంగా కళాకారులకు పురస్కారాలు అందించడం ద్వారా వారికి గౌరవం కల్పించడం, అలాగే బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో కళలపై ఆసక్తిని పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించడం ఆయన ప్రత్యేకతగా నిలిచాయని చెప్పారు.

ఇకపోతే, కళారంగంలో ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి సత్కరించడం మాత్రమే కాకుండా, మరణించిన కళాకారులకు నివాళులర్పిస్తూ వారి సేవలను స్మరించటం వంటి కార్యక్రమాలు కూడా నందవరపు సోములు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని మేయర్ అభిప్రాయపడ్డారు.

సుమారు 39 సంవత్సరాలుగా నిరంతర సేవలందిస్తూ, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల నుంచి అనేక అవార్డులు అందుకోవడంతో పాటు దాదాపు 36కి పైగా పురస్కారాలను సొంతం చేసుకున్నారని ఆయన తెలిపారు. ఈ విశిష్ట గౌరవం నందవరపు సోములుకే దక్కుతుందని మేయర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని నందవరపు సోములు సేవలను ప్రశంసించారు. ఈ సత్కారం ద్వారా సమాజంలో కళలకు మరియు కళాకారులకు మరింత ప్రాధాన్యత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తమైంది.

## గోపాలపట్నం పోలీస్ స్టేషన్లో మంత్రి శ్రీనివాస్ కేసుపై వివాదం






పోలీసుల తీరుపై స్థానికులు ఆగ్రహం

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మార్చి 17 :** గ్రేటర్ విశాఖ నగర పరిధిలోని గోపాలపట్నం పోలీస్ స్టేషన్లో చోటుచేసుకున్న తాజా ఘటన పోలీసుల వ్యవహారంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. స్థానికుల ఆరోపణల ప్రకారం, మంత్రి శ్రీనివాస్‌కు సంబంధించిన కేసులో సరైన విచారణ లేకుండానే పోలీసులు తొందరపడి ఎఫ్ఐఆర్ నమోదు చేశారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికుల సమాచారం ప్రకారం, సీర రమణ అనే వ్యక్తి మద్యం సేవించిన స్థితిలో అర్ధరాత్రి సమయంలో మంత్రి శ్రీనివాస్ నివాసానికి వెళ్లి గొడవకు దిగినట్లు చెబుతున్నారు. అతను మద్యం మత్తులో ఉండి వాహనం కూడా సరిగా నడపలేని పరిస్థితిలో ఉన్నాడని, చుట్టుపక్కల వారికి అసౌకర్యం కలిగిస్తూ న్యూసెన్స్ సృష్టించాడని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో ప్రధానంగా విమర్శలు ఎదుర్కొంటున్న అంశంసీర రమణపై చర్యలు తీసుకోకపోవడమే. స్థానికుల సమాచారం ప్రకారం, అతనిపై గతంలోనే పలు కేసులు నమోదై ఉన్నప్పటికీ, ఈసారి మాత్రం పోలీసులు అతనిపై కేసు నమోదు చేయలేదని అంటున్నారు. మరోవైపు, పరిస్థితిని సర్దుబాటు చేయడానికి ప్రయత్నించిన మంత్రి శ్రీనివాస్‌పైనే దాడి చేశాడని, సెల్‌ఫోన్ లాక్కున్నాడని కేసులు నమోదు చేయడం అన్యాయమని స్థానికులు మండిపడుతున్నారు. ఈ సంఘటన స్థలంలో స్థానికులను ప్రశ్నించకుండా, ప్రత్యక్ష సాక్ష్యాలను సేకరించకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది న్యాయపరమైన విధానాలకు విరుద్ధమని కొందరు అభిప్రాయపడుతున్నారు.

సుప్రీం కోర్ట్ మార్గదర్శకాల ప్రస్తావన

స్థానికులు చెబుతున్నదాని ప్రకారం, అప్పుల వివాదాలు లేదా వ్యక్తిగత తగాదాల సందర్భంలో రాత్రివేళల్లో ఇళ్లకు వెళ్లి గొడవలు సృష్టించడం న్యాయపరంగా తప్పు. అలాంటి పరిస్థితుల్లో మద్యం సేవించి వెళ్లిన వ్యక్తిపై చర్యలు తీసుకోకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోంది. ఘటనపై పూర్తి స్థాయి స్వతంత్ర విచారణ జరగలేదని, ఫిర్యాదుదారుడైన సిరా రమణ ఇచ్చిన కంప్లైంట్ ఆధారంగా ఎఫ్ ఐ ఆర్ ఫైల్ చేశారని, ఆయన ఒత్తిడితోనే మర్డర్ కేసు కూడా పెట్టేందుకు పోలీసులు సిద్ధపడుతున్నారని విశ్వసనీయ సమాచారం. గతంలో సీర రమణపై గోపాలపట్నం, పెందుర్తి పోలీస్ స్టేషన్లో పలు క్రిమినల్ కేసులు ఉన్నాయని వాటిని దృష్టిలో ఉంచుకొని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఎం) నుంచి తొలగించింది. గోపాలపట్నం ఘటన ఒక సాధారణ గొడవగా కనిపించినప్పటికీ, పోలీసులు తీసుకున్న చర్యలు దీనిని పెద్ద వివాదంగా మార్చాయి. ఈ కేసు తీరుతెన్నులు భవిష్యత్తులో చట్ట అమలు విధానాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. నిజానిజాలు వెలుగులోకి రావడం ద్వారా మాత్రమే ఈ వివాదానికి ముగింపు దొరుకుతుంది. పోలీసులు

బాధితుడు ఎవరు అన్నది సరైన స్పష్టత లేకపోవడం, ఫిర్యాదుదారుడైన శిర రమణ ఇచ్చిన ఫిర్యాదును గుడ్డిగా నమ్మి ఎఫ్ ఐ ఆర్ ఫైల్ చేయడంపై పోలీసుల నిబద్ధత ప్రశ్నార్ధకంగా మారింది. ఇప్పటికైనా విశాఖపట్నం పోలీస్ కమిషనర్ జోక్యం చేసుకుని నిజానిజాలు వెలికితీయాలని, రాత్రిపూట మంత్రి శ్రీనివాస్ ఇంటి పైకి దాడికి వెళ్ళిన రమణ పై కేసులు నమోదు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## తాజంగి జలాశయంలో 30 వేల చేప పిల్లల విడుదల.

ఎంపీపీ కోరాబు అనూష దేవి.





**చింతపల్లి పెన్ పవర్ మార్చి 17.** చింతపల్లి మండలం లోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన తాజంకి జలాశయంలో 30 వేల చేప పిల్లలను విడుదల చేసినట్లు ఎంపీపీ కోరాబు అనూష దేవి తెలిపారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి అల్లూరి సీతారామరాజు జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ పి శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ధర్తీ అభి జనజీవన్ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకం 2025-26 సంవత్సరానికి గాను 90% రాయితీపై తాజంకి జలాశయంలో మత్స్యశాఖ ద్వారా 30 వేల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా గ్రామంలోని ప్రజలకు చేపల పెంపకం ద్వారా ఆర్థిక స్వాలంబన కలుగుతుందన్నారు. అనంతరం ట్రైకార్ నిధుల ద్వారా ఉచితంగా మూడు ఫిషింగ్ బోట్లు మరియు వలలను తాజంకి మత్స్యకార సహకార సంఘ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు మచ్చ శాఖ అభివృద్ధి అధికారి జి మురళీకృష్ణ, సిహెచ్ కుమారి, వీఆర్వో వి మహేశ్వరి, సర్పంచ్ చెస్ రామదాసు, గిరిజన మత్స్యకార సహకార సంఘం అధ్యక్షులు బోనంగి బాలయ్య పడాల్, స్థానిక మత్స్యకార సహకార సంఘ సభ్యులు నూకరాజు, గ్రామ మత్స్యశాఖ సహాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ యువ మోర్చా జిల్లా కార్యదర్శిగా లకే ప్రసాద్ నియామకం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 17:** భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా కార్యదర్శిగా లకే ప్రసాద్ నియమితులయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆ పార్టీ మండల అధ్యక్షుడు కాకూరి శేఖర్ మంగళవారం తెలిపారు. జీకేవీధి మండలం ఎలుగురాతిబంద గ్రామానికి చెందిన ప్రసాద్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర కమిటి యువ మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు పేర్కొన్నారు.

## ఉపాధి కూలీల సంతకాలు లేకుండా వేతనాలు అందించడంపై ప్రాజెక్టు డైరెక్టర్ ఆగ్రహం





రూ. 32 కోట్ల ఉపాధి హామీ పనులపై ప్రజా వేదికలో వెల్లడైన వైనం

**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,మార్చి 17:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు సంబంధించి వేతనదారుల సంతకాలు లేకుండా బిల్లుల చెల్లింపు పై ఎన్ఆర్ఈజీఎస్ అల్లూరి జిల్లా పథక సంచాలకుడు విద్యాసాగర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీకే వీధి మండలంలో 2024-2025 ఆర్థిక సంవత్సరంలో 16 పంచాయతీల పరిధిలో ఉపాధి హామీ పథకం ద్వారా రూ..32 కోట్ల పనులను చేపట్టారు. ఈ నిధులతో ఎక్కడెక్కడ ఏ పనులు చేపట్టారు అనే అంశంపై గత 20 రోజులుగా సామాజిక తనిఖీల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలన చేసింది. ఎస్ఆర్పి లు చిరంజీవి, అచ్యుత్ రావుల నేతృత్వంలో డిఆర్పీలు 16 పంచాయతీల్లో ఈ తనిఖీలను చేపట్టారు. అందులో వెల్లడైన అంశాలను గ్రామస్థాయిలో గ్రామసభలు ఏర్పాటు చేసి నివేదికలు తయారు చేశారు. వాటిని మంగళవారం జీకే వీధి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావేదికలో వెల్లడించారు. అత్యధికంగా ఉపాధి కూలీలు పనులు చేసి సంతకాలు చేయకుండా వారి ఖాతాల్లో నగదు జమ చేసినట్లు వెల్లడైంది. ముఖ్యంగా సంకడా పంచాయతీలో చనిపోయిన ఇద్దరు వ్యక్తులకు నాలుగు నెలలు పెన్షన్ ఇచ్చినట్టుగా రికార్డ్ లో నమోదయింది. దీనిపై వివరణ ఇచ్చేందుకు డిడిఓ, డిజిటల్ అసిస్టెంట్ ప్రజావేదికకు హాజరు కాకపోవడంతో పెన్షన్ అక్రమాలు వారి నుంచి రికవరీ చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీలో పనులు చేపట్టి సంతకాలు లేని అంశంపై సంబంధిత ఉపాధి హామీ సిబ్బందికి ఫైన్ వేశారు. ఈ తనిఖీల్లో ఎంత అక్రమాలు జరిగాయి అన్నది అధికారులు వెల్లడించలేదు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీ ఆనందరావు, గాలికొండ ఎంపిటిసి బుజ్జిబాబు, దేవరపల్లి సర్పంచ్ బుజ్జి బాబు,ఎంపీడీవో రమణబాబు, గిరిజన సంక్షేమ శాఖ డి ఈ రఘునందన్ రావు, ఉపాధి హామీ పథకం ఏపీఓ రాంప్రసాద్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు, బిజెపి మండల అధ్యక్షుడు కాకురి శేఖర్, టెక్నికల్ అసిస్టెంట్లు, వీఆర్పీలు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com